# Teenage Temptations

## Love, Attraction & Friendships Awareness Book

By

**Dr. C. Veerender**

Teenage Temptations
Emotions Awareness Programme
www.younme.info

SPHOORTHY
(A forum for social cause)
Regd. No. 8189/99

you & me
P.D. Training & Counseling

H.No. 1-1-188/18 Chikkadpalli Main Road
Near R.T.C. 'X' Roads Hyderabad - 20

Helpline : 94400 37291

Scanned by CamScanner

# Dr. C. Veerender

M.S. (Psy), Ph.D., PGDPC

Counselor & Trainer


Personality Development
Career Guidance
Counseling

you & me


H.No. 1-1-188/18,
Opp. RK Electronics,
Above tQs Dresses,
Chikkadapally Main Road,
Hyderabad-20.

Cell : 9440037291
Website : www.youme.info
email : veeru999@rediffmail.com


**Consultation by appointment only**

Scanned by CamScanner

# టీనేజ్ టెంప్టేషన్స్

## (TEENAGE TEMPTATIONS)

- డా॥ సి. వీరేందర్

Scanned by CamScanner

# Teenage Temptations

## Emotions Awareness Programme

Copyrights 2011

Dr. C.Veerender
You & Me, Hyderabad.

Published by
Life Syllabus Publications, Hyderabad.


Copies : 3000

Printed at : Sree Ramana Process Pvt. Ltd.

For Copies
You & Me
www.younme.info
9440037291

Scanned by CamScanner

# ఎందుకీ పుస్తకం?



గత రెండు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ప్రేమకు సంబంధించి ఎన్నో సంఘటనలు జరిగాయి. అందులో భయపెట్టినవి, ఆందోళన కల్గించేవి, ఆశను రగిలించేవి వున్నాయి. కాని ప్రతిది కుటుంబంలో, సమాజంలో ఒక చర్చకు కారణం అవుతు వస్తున్నాయి. కొంత అలజడిని సృష్టిస్తున్నాయి. అయితే అప్పటి పరిస్థితులతోపాటే సద్దుమణిగిపోతుంది అన్పిస్తుంది. కాని ఆ కుటుంబాలలో అది 'లావా'లా ప్రవహిస్తూనే వుంది. 'ప్రేమ'లో వున్న ఇద్దరు వ్యక్తుల పట్ల ఈ సమాజం చూపే క్యూరియాసిటి వారిద్దరికీ ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. మేము చాలా గొప్పపని చేస్తున్న భావన కల్గిస్తుంది. ప్రేమలో వున్న ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణి జీవితానికి గొప్ప ఆధారం దొరికినట్టు, జన్మజన్మల నిరాశ పోగొట్టుకున్నట్టు, ఒక నమ్మకం, స్వాంతన క్షణక్షణం అనుభూతికి వస్తుంది. అలా ఒక వ్యక్తి మనకోసం ఆలోచన చేయడం బావుంటుంది. ఎప్పుడంటే అప్పుడు ఏది చేయడానికైనా సిద్ధంగా వుండడం. మనం వారిస్తున్నా మన కోసం పనులు చేసిపెట్టడం.. అది ఎంతో ప్రేమతో అనే భావన.. మనతో ఏ రకమైన చుట్టరీకం లేని వ్యక్తి జస్ట్ మనం నచ్చి, మన ఆలోచనలు నచ్చి, మనకోసం అలా వుండడం జీవితంలో ఆ వయస్సులో నిజంగా ఒక పెద్ద 'కిక్'. ఆ కిక్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలోనే ఎన్నో అవరోధాలు, ఆందోళనలు, అవమానాలు, ఛీత్కారాలు... భయాలు.. ఇలాంటి భయాలను, సంశయాలను తీర్చుకోవడానికి ఒక 'వేదిక'



Scanned by CamScanner

అవసరం. అలాంటి వేదికను **"You & Me Tea Club"** ద్వారా మీ ముందుకు తెస్తున్నాం. ప్రేమంటో ఏమిటి నుండి, ప్రేమలో ఉండే 'కిక్' నుండి దాంట్లో వుండే అన్ని రకాల లక్షణాలను, ఆకర్షణలను, సంశయాలను, స్నేహాల గురించి. చర్చించి ఒక పారదర్శక నమూనాను నేటి యువతీయువకులకు అందించాలనే ఈ ప్రయత్నం.

ప్రేమపట్ల విద్యార్థుల్లో ఉండే కొన్ని సంశయాలను ఈ పుస్తకంలో తీర్చాలన్నదే ప్రయత్నం. దీనిని చదివి, Contradiction అనిపించిన (మీ అభిప్రాయాలను **www.younme.info/blog**లో వ్రాయండి) వాటిని మాకు పంపిస్తే నిపుణులతో చర్చించి సహేతుకమైతే వాటిని సవరించేందుకు సిద్ధంగా ఉన్నాం.

Please Join TEA Club & Establish one club at your college. For details login. **www. younme.info**

మీ
వీరేందర్



Scanned by CamScanner

# కృతజ్ఞతలు

'టీనేజ్ టెంప్టేషన్స్' అనే Emotional Awareness Programme సాకారం కావడానికి సహకరించిన వంగీపురం రవికుమార్ (HR Trainer 9985389363), సత్యం, వి.వి.రావు, అరుణ గార్లకు - దీనిని ముందుకు తీసుకువెళ్ళడానికి సహకరించిన మిత్రులకు, హితులకు,

డా॥ కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్

సి.సురేందర్, (Arch.), Hirise Associates

సి.మహేందర్, ఎమ్.దివ్య (USA), సత్యవాణి,

ఆర్.రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ ఏలె

రామలింగారెడ్డి, శ్రీ గోనారెడ్డి (Principal)

అశోక్, లక్ష్మణ్ శుక్లా,

బి.సత్యం, గిరిధర్ గార్లు,

సత్యం, ఎమ్.ప్రవీణ్ కుమార్ (Branzstat)

అనిల్ కుమార్, రాఘవేందర్,

చిన్ననాటి మిత్రులు, సిద్ధిపేట

ఐడియల్ కాలేజి, యాజమాన్యానికి

డా॥ నరసింహా రెడ్డి,(శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్)

సురేందర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు

ఈ పుస్తకం మీ చేతిలోకి రావడానికి ప్రధాన కారకులు ....




Scanned by CamScanner

- శ్రీ ఎస్.వి. సురేష్ (ఉద్యోగసోపానం)
- డా॥ చంద్రకాంత్
- శ్రీ హనుమంతరావు, చైర్మన్, నవచైతన్య విద్యాసంస్థలు
- శ్రీరమణా ప్రాసెస్ ప్రై.లి. గార్లకు ప్రత్యేక

కృతజ్ఞతలు

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించిన శ్రీ వి.వి.స్. లక్ష్మణ్, శ్రీగోపిచంద్, శ్రీ శేఖర్ కమ్ముల గారికి, సహకరించిన మా కుటుంబ సభ్యులకు, నా భార్యకు, పిల్లలకు, నా మిత్రులకు, టివి9 మరియు రేడియోమిర్చి యాజమాన్యాలకు కృతజ్ఞతలు.


కీ॥శే॥ బొట్టు లక్ష్మినారాయణ

దైవాన్ని ఉపాధి కల్పించమని వేడుకుంటే
అవకాశాలను చూపిస్తాడు.




Scanned by CamScanner

# ప్రేమ - స్నేహాలు

ఒక అమ్మాయి అబ్బాయిల మధ్య (ప్రేమ) ఆకర్షణ ప్రకృతి ఇచ్చిన 'జెనెటిక్ కోడ్' మాత్రమే అని గుర్తించండి. దానికి ఏ ప్రత్యేకతలు లేవు. ఇది ప్రకృతి ధర్మం.

ప్రపంచ ప్రఖ్యాత Psychologist Prof.Stenberg, Triangle Principleను ప్రతిపాదించాడు. అతని ప్రకారం ప్రేమలో Passion, Commitment, Intimacy ఉండాలని, అందులో ఏ ఒక్కటి లేకున్నా అది ప్రేమ కాదనేది సిద్ధాంతం.

1. ఎదుటి వ్యక్తిపై పెరిగిన 'శ్రద్ధ' ఎక్కువ భాగం శరీరంలోని రూపాంతర ప్రభావం అని గుర్తించాలి.

2. ఇంతకు ముందు మనకు కావాలిసిన వాళ్ళని అందరిని నిర్లక్ష్యం చేయడం తక్కువగా చూడడం వారి ఉనికిని భరించలేని పరిస్థితికి వస్తే మాత్రం తప్పకుండా మీరు తప్పుడు ఆలోచనలోకి వెళ్తున్నారని గుర్తించాలి.

3. ప్రేమించడం తప్పుకాదు. అయితే ప్రేమకన్నా ప్రతివ్యక్తికి ఇంకేది ముఖ్యం కాదు అనే ధోరణి మంచిది కాదు. ప్రేమకన్నా వ్యక్తిత్వం గొప్పది.

4. వ్యక్తిత్వాన్ని ఇంప్రూవ్ చేసుకోవడం చాలా ముఖ్యమైన అవసరం. దానిపై దృష్టి కేంద్రీకరిస్తే చదువుతో పాటు ఉన్నత స్థానాల్ని నీవు అందుకుంటాం. దీంతో మీకు, మీరు ప్రేమిస్తున్నాను అనుకునే వ్యక్తికి మధ్య అవగాహన, స్నేహం పెరుగుతుంది.

5. ప్రేమకు పునాది నమ్మకం, విశ్వాసం, పరస్పర స్నేహం, అవగాహన, వ్యక్తిత్వం ఇవి లేని ప్రేమ వట్టి ఆకర్షణ మాత్రమే. ఈ ఆకర్షణ ఎక్కువ రోజులు నిలవలేదు అని చరిత్ర అనుభవాలు చెప్తుంది.



Scanned by CamScanner

6. ఒక వ్యక్తితో ప్రేమలో వుండి అనుకోని పరిస్థితుల్లో ఆ వ్యక్తితో 'పెళ్ళి' చేసుకొనకపోవడం లేదా విభేదాలు రావడం అతి సహజం. అంత మాత్రాన జీవితం వద్దనుకోవడం "తాత్కాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లాంటిది" అయితే అది విపరీతమైన బాధకు గురిచేస్తుంది. అయితే అది శాశ్వతం కాదని నమ్మాలి.

7. రాకెట్‌పైకి ప్రయాణం చేస్తున్నప్పుడు దాని నుండి కొన్ని భాగాలు విడిపోతాయి. కక్ష్యలో చేరడానికి అవసరమైన భాగాలు మాత్రమే ఉంటాయి. అలాగే జీవితంలో కొన్ని సంబంధాలు అలాగే వెళ్ళిపోతుంటాయి. కాల పరీక్షకు నిలబడలేని సంబంధాల గురించి మనల్ని మనం కష్టపెట్టుకోవద్దు.

8. జరిగిన విషయాన్ని అర్థం చేసుకొని ఇలా అయితే నేను ఎలా ముందుకు వెళ్ళాలి? అని ప్రశ్నవేసుకొని జవాబులు తెలుసుకొని ముందుకు వెళ్ళాలి.

9. జీవితంలో కొన్ని నిరాశలు సర్వసాధారణం, అయితే 'నాకే ఇలా ఎందుకు జరిగింది? అని ప్రశ్న వేసుకోవడం సరైంది కాదు. ఎందుకంటే చాలా మందికి ఇలానే జీవితంలో కనీసం ఒక్కసారైనా జరుగుతుందని పరిశోధకులు చెప్పేది.

10. మనిషి ఒక్కసారే జీవితంలో ప్రేమిస్తాడనేది కూడా నిజం కాదు. మనస్సు స్పందించడమనేది అతి సహజం. చాలాసార్లు నిరాశ పడడం తెలియకుండానే మనం ఒక్కోసారి డిప్రెషన్‌లోకి వెళ్ళడం జరుగుతుంది. ఇది విపరీతమైన ఒత్తిడి వలన జరుగుతుంది. దానిని గుర్తించి సైకాలజిస్టును కలవడం వలన దాని నుండి తొందరగా బయటకు రావచ్చు.



Scanned by CamScanner

## ? 'భావనల' రకాలు

! టీనేజ్ మరియు అడోలసెంట్ వయస్సులో వున్న యువతీ యువకులు ఒకర్ని ఒకరు ఆకర్షించుకోవడం అతి సహజ ప్రకృతి పరిణామం. అయితే ఒకరిలో ఒకరికి కలిగే ఆకర్షణ ప్రభావం వలన రకరకాల భావనలు కలుగుతాయి. ఆ భావనలు యువతీ యువకులు ప్రేమగా భావించడం మూలాన అది ఎక్కువ రోజులు వాళ్ళను కలిపి ఉంచలేని బంధంగా ఉండడం మూలానా... యవతీ యువకులు తీవ్రమైన నిరాశలోనికి జారిపోతున్నారు. అయితే ప్రేమకు పునాది ఏదో ఒక ఆకర్షణ ఉంటుంది. అయితే ఆ ఆకర్షణ స్నేహం చేయడానికి ఉపయోగకరమైన ఉత్ప్రేరకమే తప్ప అదే సర్వస్వంకాదు. అయితే ఈ ఆకర్షణ ఎదిగి స్నేహంగా రూపాంతరం చెందకపోతే... ఆ ఆకర్షణగానే నిలబడిపోతే, అది గొప్ప బంధంగా ఎదిగే అవకాశాలు తక్కువ. చాలా రోజులు బంధం కొనసాగించడం కష్టం అవుతుంది. అలాంటి 'భావన'లను విద్యార్థుల, విద్యార్థినుల అవగాహన కొరకు నేను శోధించి, విశ్లేషించిన కొన్ని రకాల భావనలను ఇందులో పొందుపరిచాను.

అయితే ప్రతి భావనలోంచి వ్యక్తులు ఎదిగి విశ్వసనీయమైన, స్నేహపూరితమైన బంధాన్ని ఏర్పరచుకోవడం ఆ వ్యక్తుల అవగాహనలను బట్టి ఉంటుంది.



Scanned by CamScanner

# ? ఏకాగ్రతపై ప్రభావాలు ఎన్నో

! చదువు సక్రమంగా సాగాలంటే ఏకాగ్రత చాలా ముఖ్యం. ఏకాగ్రతపై ఎన్నో అంశాలు ప్రభావం చూపిస్తుంటాయి. వాటిలో ప్రేమ, స్నేహం ప్రధానమైనవి. ఇవి ప్రేరణలుగా పనిచేసినా, చెడుగా కూడా ప్రభావితం చేస్తాయి. ఈ భావనల పరిమితులను అదుపులో పెట్టుకుంటే ఏకాగ్రతను కాపాడుకోవడం తేలికే.

స్నేహమేరా జీవితం! స్నేహమేరా శాశ్వతం! స్నేహమే నాకున్నది. స్నేహమేరా పెన్నిధి...

అని 1970 సం॥లో వచ్చిన ఈ పాట అప్పటి యువలోకాన్ని ఊపేసింది. స్నేహానికి సమాజం ఎంతో గుర్తింపు, విలువ ప్రత్యేకతలను ఇచ్చింది.

'ఎక్కడ ఉన్నా
పక్కన నువ్వే ఉన్నట్టుంటుంది"

2000 సం॥ ప్రాంతంలో పాటలోని ప్రేమ గాఢతకు, దానిలో శక్తికి, యువతరం ఉత్తేజపడి నిరాజనాలర్పించింది. ఇప్పుడు 'ప్రేమ' అనేది ఒక నిత్యావసరంగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల కోట్ల డాలర్ల వ్యాపారం ప్రేమ పేరుమీద జరుగుతుంది. అయితే ప్రేమను ఆమోదించే తీరులో తల్లిదండ్రులు, విద్యార్థులు విభిన్న పద్ధతులు పాటిస్తున్నారు. స్నేహాన్ని ప్రేమను అర్థం చేసుకోవడంలో విద్యార్థులు కింద అంశాలను ప్రామాణికంగా తీసుకొని మెరుగుపరచుకుంటే తప్పకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు.



Scanned by CamScanner

## స్నేహమంటే ... !

ఇది అబ్బాయి, అబ్బాయిల మధ్య లేదా ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిల మధ్య కావచ్చు. పలకరింతతో మొదలయ్యి పరిచయంగా మారి, నిరంతర ఆలోచనల పరిష్వంగంతో పులకరించి, స్నేహంగా పుష్పించి, ప్రాణస్నేహంగా పరిమళాలు వెదజల్లే విధంగా పరిణామం చెందుతుంది. స్నేహంలో స్నేహానికి జండర్ వుండదు.

- ఆలోచనలు - సంఘర్షణ - సంరక్షణ
- సింపతి - ఎంపతి

స్నేహంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ..

★ కలిసి ఆనందించడం

★ ఏదైనా సంఘటన జరిగితే దాని తాలుకూ అనుభూతిని, అనుభవాలను పంచుకోవడం

★ భవిష్యత్తును రచించుకోవడం

★ కుటుంబ విషయాలను చర్చించడం

★ ఆర్థిక, మానసికపరమైన అంశాలను విస్తృతంగా విశ్లేషించడం, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవడం

★ ఏ పనిచేసినా కలిసి చెయ్యాలనుకోవడం

★ ఒకరిపై ఒకరికి నమ్మకం ఉండటం ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

★ 'మేం గొప్ప స్నేహితులం' అనే భావన

★ స్నేహితులతో ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఎంతో ఆనందభరితంగా ఉంటుంది.



Scanned by CamScanner

★ చదువు విషయంలో ఒకరినొకరు ఎంతో సహకరించు కుంటారు.

★ కుటుంబ సమస్యలపట్ల సానుకూల దృక్పథం ఉంటుంది.

హార్మోన్ల ప్రభావం వల్ల యుక్తవయస్సులో శరీరంలో అనేక మార్పులు జరుగుతాయి. ఇవి టీనేజర్లపై ప్రభావాన్ని చూపెడతాయి. ఈ విషయాన్ని చాలా తక్కువ మంది అర్థం చేసుకుంటారు. ఈ సమయంలో అపోజిట్ సెక్స్‌పై శ్రద్ధ, అందరిలో ప్రత్యేకంగా కనిపించాలనే తత్త్వం మొదలవుతుంది. అప్పుడే విద్యార్థులు అకర్షణకు లోనవుతారు. ఈ ఆకర్షణనే ప్రేమ అనుకుంటారు. దీంతో వారిలో కింది స్పందనలు వ్యక్తమవుతాయి.

★ ఇష్టపడిన వ్యక్తిని కలవాలని అనుకున్నప్పుడు శరీరంపట్ల విపరీతమైన శ్రద్ధను కనబరుస్తారు. ఎక్కువ సమయాన్ని వస్త్రధారణ, అలంకరణకు వెచ్చిస్తారు.

★ గుండె వేగం పెరుగుతుంది.

★ శరీరం కొద్దిగా వేడెక్కుతుంది. గాబరాగా, కొంత ఆందోళనతో కూడిన ఉద్వేగం, సంతోషం ఉంటుంది.

★ కలిసి ఉన్నంతసేపు ఏదో మత్తులో ఉన్నట్టుగా ఉంటుంది.

★ మాట్లాడుతున్నంతసేపు ఎవరు రాకుండా ఉంటే బావుంటుంది అనే భావన కలుగుతుంది.

★ ఎప్పుడూ తామిద్దరమే ఉంటూ కాలం గడపాలనే కోరిక ఉంటుంది.



Scanned by CamScanner

- ★ కుటుంబ సభ్యులెవ్వరికీ తెలియకుండా ఈ సంబంధం కొనసాగుతుంది.
- ★ ఎదుటివాళ్ళ సాంగత్యం ఎంతో ఉద్వేగంగా ఒక్కొక్కసారి చిరాకుగా కూడా ఉంటుంది. కాని ఇవేవి ఎదుటివాళ్ళతో చర్చించరు. అలగడం, ఎదుటివాళ్ళు బతిమిలాడుకోవడం జరుగుతుంది.
- ★ మనస్సులోని ఆలోచనలు పంచుకోలేరు. (నిజానికి పంచుకోవాలి కాని ఎక్కడ బంధం పోతుందో అనే భయంతో నిజాన్ని దాచి పెడతారు)
- ★ దృష్టంతా పెళ్లిపైనే ఉంటుంది.
- ★ చదువుకోసం కష్టపడాలని ఉన్నా ఎదుటి వ్యక్తుల గురించిన ఆలోచన చదువుపై శ్రద్ధను తుంచేస్తుంది.
- ★ 'నువ్వే నా భవిష్యత్తు' అని చెప్పినప్పుడు ఎదుటివాళ్ళు అప్పుడు కాస్తంత ఆనందపడినా తర్వాత ఆందోళన చెందుతారు. పెళ్లి తర్వాత మార్చుకోవచ్చులే అనుకుంటారు.
- ★ ఇలాంటి పరిణామాలు ఒక్కొక్కసారి తీవ్రమవుతాయి. జీవితం పట్ల శ్రద్ధలేని, ప్రేమ అనే భావనకు జీవితాన్ని బలిపెట్టలేమని తలచేవాళ్ళు మెల్లిగా ఈ బంధం నుంచి ఎలా బయటపడాలా అని ఆలోచిస్తారు.
- ★ విపరీతమైన శారీరక ఒత్తిడివల్ల ఒక్కొక్కసారి దగ్గర కావాలని అనిపిస్తుంది. ఎలాగూ మనం పెళ్ళి చేసుకుంటాం కదా! అయినా మనం ఎప్పుడైతే ఒకరికి ఒకరం ఇష్టపడ్డామో పెళ్ళి అయిపోయినట్టే కదా! ఇంకా బయట జరిగే పెళ్లికి అంత ప్రాముఖ్యం



Scanned by CamScanner

ఏముంది? అని ఒకరికొకరు అనునయించుకునే ఆలోచనాధోరణి వల్ల ఒక్కోసారి శారీరకంగా ఒక్కటవుతారు. నా మీద ఆమాత్రం నమ్మకం లేదా అనే మాట చాలా మందిని చాలా ప్రభావితం చేసి "Sex"లోకి అడుగుపెడతారు.

★ తల్లిదండ్రులకు ఈ విషయం గురించి తెలియదు. వీళ్ళు చెప్పరు. ఎక్కువ శాతం తల్లిదండ్రులకు వేరేవాళ్ళ నుంచి సమాచారం చేరుతుంది. అదొక యుద్ధాన్ని సృష్టిస్తుంది.

★ ప్రపంచంలో వీరిద్దరే పరమావధిగా బతుకుతారు. దగ్గరి స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా దూరంగా ఉంచుతారు. మిగతావారికి ప్రేమంటే తెలియదు అనే భావనతో ఉంటారు.

★ పెద్దలను ఎదిరిస్తారు.

★ ఒకరి కోసం ఒకరు చేసే పనులను త్యాగాల కింద జమకడతారు. బాధపడతారు. సంతోషపడతారు. ప్రతి క్షణం, నిమిషం ఎదుటివారి గురించిన భావన అంతరంగంలో తిరుగుతుంది. తలుచుకుంటే తియ్యగా ఉంటుంది. వెంటనే వారితో లేనందున బాధగా ఉంటుంది.

## ? ఒకేసారి ఎంతమందినైనా ప్రేమించవచ్చు?

! ఇలాంటి భావనలు, సంఘర్షణలతో చదువుపై శ్రద్ధ తగ్గిపోతుంది. మనస్సు, మెదడుకు ఘర్షణ మొదలవుతుంది. దాంతో ఏకాగ్రత లోపిస్తుంది. మీడియా, ఆల్బమ్స్, మిత్రుల ప్రభావం వల్ల ఊహల్లో జీవించి, చదువును నిర్లక్ష్యం చేసుకుంటారు. అయితే



Scanned by CamScanner

ప్రేమను అర్థం చేసుకోవడం, చదువుకు ప్రేమకు సంబంధం లేదని, చదువు ఉన్నా లేకున్నా ప్రేమ మాత్రం పుడుతుందని కాబట్టి దానిని చదువుకు లింకు పెట్టకుండా మెదడు ఆధీనంలో తెచ్చుకుంటూ చదువును కొనసాగిస్తే వారి ప్రేమ ఆనందంగా చాలాకాలం కొనసాగుతుంది. ప్రేమంటే, ఒక సంఘర్షణ అని గుర్తించాలి. దాంతోనే మనుష్యులు సున్నితంగా, ఉన్నతంగా మారుతారు. అది లేకుండా కర్కశంగా ప్రవర్తించే వాళ్ళది ఆకర్షణ. మోహం. ఇవే వ్యక్తిని ఉద్రేకపరుడిగా తయారుచేస్తాయి. డియర్ ఫ్రెండ్స్.. మిమ్మల్ని మీరే పరీక్షించుకోండి. దేనిదారి దానిదే. రెండింటినీ కలిపి అనవసరంగా జీవితాన్ని హింసకు గురి చేయకండి. సినిమాల ప్రేమ, వ్యాపార ధోరణులను ప్రతిబింబిస్తుందే తప్ప పాటించడానికి పనికిరాదు. జీవితంలో రిహార్సల్స్ ఉండవు. ప్రతిక్షణం నిత్య నూతనం.

## 'ప్రేమ'- ఆందోళన ఎందుకు పడుతుంది? (కొన్ని పరిశీలనలు)

**? విద్యార్థినీ విద్యార్థులతో ఈ క్రింది విధమైన భావనలు కలుగుతాయి**

**!**

1. ప్రేమ ఒక స్నేహ స్పందనగా కాకుండా ఒక నిర్ణయంతో ముడి పెట్టుకోవడం
2. 'ఎవరైనా ప్రేమిస్తే ఎంత బావుండు .. అని ప్రేమ' క్వాలిఫికేషన్ కొరకు ఎదురుతెన్నులు చూడడం,



Scanned by CamScanner

ఎవరూ ప్రేమించడం లేదు. అనే ఆందోళన, రకరకాల వ్యక్తులతో ప్రయత్నించడం

3. మీడియా, సినిమాలు, తోటి ఫ్రెండ్స్ ఆలోచనలు, వారి ప్రవర్తన, అనుభవాలు అన్నీ కలిపి నేను ఇంతేలే కాబోలు అని ఒంటరితనంలోకి పోవడం.

4. ఈ ఒంటరితనం పోవడానికి, దాంట్లోంచి బయట పడడానికి ప్రేమకోసం తపించడం

5. ఎదుటి వ్యక్తిని ఆకర్షించడానికి, తనవైపు దృష్టి మరల్చడానికి స్వభావసిద్ధంగా లేని ప్రవర్తనతో, మనస్సుతో ప్రవర్తించడం మూలాన ఆందోళనలో తప్పులు చేయడం, వ్యక్తులకు దూరం కావడం

6. దానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, పరస్పర అవగాహన, సమాజం పట్ల అవగాహన పెంచుకోవడానికి ప్రయత్నించకుండా వెళ్ళే దానికి పరమావధిగా ఆలోచించడం

7. ప్రేమే అద్భుతమైన జీవితాన్ని ఇస్తుందని ఇంకా మనం ఏం చెయ్యాల్సిన అవసరం లేదనే భ్రమలో ఉండడం, చాలా బాధ్యతారహితంగా మెలగడం.

8. ప్రేమ మనిషికి బాధ్యతను, మరింత అర్థం చేసుకునే శక్తిని ఇస్తుంది. వ్యక్తి నిర్మాణం, స్వంత వ్యక్తిత్వం..తన చుట్టూరా ఉన్న వ్యక్తులపై గౌరవాన్ని తెచ్చిపెడుతుంది.

**ఎదుటివారు మనలను అర్థం చేసుకోలేకపోవటం మనకు అంతగా సంబంధంలేని విషయం. అయితే మనం ఎదుటి వారిని అర్థం చేసుకోలేక పోవడం మాత్రం పూర్తిగా మనకు సంబంధించిన విషయం**

**- కన్‌ఫ్యూషియస్**



Scanned by CamScanner

# ప్రేమ పర్యవసానాలు

***Love and its Consequences***

**? ప్రేమ ఎందుకు 'గొప్పగా' సమాజంలో చెలామణి అవుతుంది?**

**!** సమాజం వ్యక్తిగత ఆలోచనలను, వ్యక్తిగతంగా తను ఎలాంటి పద్ధతి పాటిస్తున్నాడన్నది పట్టించుకోదు. ఆ వ్యక్తే సమాజ ధోరణికి వ్యతిరేకంగా ఉంటే పట్టించు కుంటుంది లేదా ఆంక్షలు పెడుతుంది. కట్టుబాట్లను గుర్తుచేస్తుంది. తిడుతుంది. బెదిరిస్తుంది. ఇవన్నీ తల్లిదండ్రుల రూపంలో కనబడేట్లు Emotional Blackmail చేస్తుంది. సమాజం ఎప్పుడు 'పెళ్ళి' గురించి ఒక విధానాన్ని ఫాలో అవుతుంది. ఏ సమాజమైనా సరే ఏ దేశంలోనైనా సరే .... మన ప్రభుత్వాలకు అదుపులో వుండే ప్రజలు కావాలి. వ్యక్తికి స్వేచ్ఛ ఎక్కువైతే ప్రభుత్వాలు నడపడం కష్టం కాబట్టి, మనిషిని కొన్ని చట్టాలు/ నియమాలు, విలువలు, ప్రిన్సిపుల్స్ కట్టుబాట్లు నియంత్రిస్తాయి. దానికి మతం బాధ్యతను తీసుకున్నట్టుగా ప్రవర్తిస్తుంది. అయితే సమాజం రివాజును ఎవరైతే ధిక్కరిస్తారో, ఎవరైతే ప్రశ్నిస్తారో వారిని గొప్పవారిగా గుర్తిస్తుంది. దాని బెదిరింపులను ధైర్యంగా ఎదుర్కొన్న వారికి ఈ సమాజం దాసోహం అంటుంది. ఎందుకంటే అంతటి తెగువ తాను అనుకున్నది సాధించే దిశలో ప్రదర్శించడం వల్ల అందరికీ ఒక ఆరాధనాభావం వస్తుంది. తాము



Scanned by CamScanner

చేయలేని పనిని ఎదుటివారు చేసినప్పుడు తమని తాము ఆ వ్యక్తితో ఐడెంటిఫై చేసుకొని ఆ పని తామే చేసామని పొంగిపోతారు. అది ఒక్కరే చేసారు కాబట్టి ఆ వ్యక్తి గొప్పగా చలామణి అవుతాడు. అదీకాక 'మనసుకు' మనం ఎక్కువ విలువివ్వడం, ఆ మనసుకు ఎంతో ప్రాధాన్యతను ఇవ్వడం అలాగే ఎదుటి వ్యక్తి కూడా ఆ 'మనసుకు' తగినట్టుగా తాను ప్రవర్తించడం అనేది ఆ వ్యక్తిని గొప్పగా చలామణి చేస్తుంది. ఈ ప్రపంచానికి మేము భిన్నం. ఎవరినైనా ఎదురిస్తాం అనే తెగింపు ఒక గుర్తింపు ఒక 'గొప్ప' భావాన్ని జోడించడం జరుగుతుంది.

**? దబ్బున్న వాళ్ళు చేసే పని వలన అది గొప్పగా మారిందా? లేక నిజంగా 'ప్రేమ' భావన గొప్పదా?**

**? ఒకేసారి ఎంతమందినైనా ప్రేమించవచ్చా?**

**!** ఇదొక వ్యాపార సిద్ధాంతంలోంచి పుట్టిన ప్రశ్న. మనసు అనంతం, మెదడు శక్తి అనంతం. మనం చేయలేము చేయకూడదనేది మనకు మనం కొన్ని సాంఘిక, ఆర్థిక పరిస్థితులవలన నిర్మించుకున్న సిద్ధాంత లక్షణం అది. నిజానికి ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని ప్రేమించడం అంటూ జరిగితే ఆ వ్యక్తి పూర్తి స్థాయిలో ప్రేమించగలిగితే, ఇంకొక వ్యక్తిని ప్రేమించాలనే అవకాశం కాని, ఆలోచనగాని వుండని స్థితి వస్తుంది. ఎక్కడైతే ఇలా వ్యక్తిని సంపూర్ణంగా ప్రేమించే వాతావరణం వుంటుందో అప్పుడు, ఎంతమంది అనే ఆలోచనకు ఆస్కారమే



Scanned by CamScanner

వుండదు. అన్ని రకాల కోణాలలో, స్థాయిల్లో ఆలోచనల్లో ఈ వ్యక్తి జీవిస్తాడు. ఎప్పుడైతే వ్యక్తుల ఆలోచనలకు అన్ని రంగాల్లో అనుగుణంగా వుండదో ఆ స్థాయిని పూర్తిచేసుకోవడానికి ఇంకొక వ్యక్తి యొక్క అవసరం కన్పిస్తుంది. లేదా ఈ వ్యక్తి ఆ రంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సమాయత్తం అయితే ఈ పరిస్థితి రాకపోవచ్చు. అయితే ప్రేమ గురించి వారికున్న భావాలు, వారి ఆలోచనలు పూర్తిస్థాయిలో ఏకీభవించటానికి ఇంకొక వ్యక్తి యొక్క అవసరం ఏర్పడుతుంది. ఇలాగే ప్రేమించే వ్యక్తిలో లోపాలు వుంటే ఇంకొక వ్యక్తితో స్నేహం/ప్రేమ వారిలో వున్న లోపాలు అధిగమించవచ్చునని అలాంటి లోపాలు లేని వ్యక్తులతో లేదా లోపాలున్న వ్యక్తులతో ప్రేమించటం అవసరమని తలంచి ప్రేమించటం మొదలుపెడతారు.

**? లైంగికాకర్షణతోపాటు వ్యక్తులలో ఎలాంటి ఆలోచన ప్రేమను పెంపొందిస్తుంది?**

**!** ఎలాంటి వ్యక్తి సాంగత్యం కోసం, ఆలోచనల కోసం తపిస్తామో? వారి అభిప్రాయాలకోసం ఎదురు చూస్తామో వారిపై తప్పకుండా లైంగికాసక్తి వుంటుంది. గుర్తింపుకోసం చేసే తపన వుంటుంది. తమ ఆలోచనలకు, అభిప్రాయాలకు ఎదుటివ్యక్తి ఆమోదం కోసం వెంపర్లాడుతారు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వారు ఒప్పుకుంటే చాలు. వాళ్ళ అభిప్రాయం గొప్పదని అభిప్రాయ పడుతారు. ప్రపంచంలో లైంగికాకర్షణ మొట్టమొదటి ఆకర్షణ.



Scanned by CamScanner

అయితే దానిని దాటి ఆలోచనలకు విలువనివ్వడం, అభిప్రాయాలను పంచుకోవడం, మనస్సు భావాలకు అనుగుణంగా తమను తాము మలచుకోవడం, ఈ వ్యక్తితో స్నేహంచేస్తే జీవితం గొప్పగా మారుతుందన్న నమ్మకం కలగటం, మానసికంగా ఎంతగానో పెనవేసుకోవాల్సిన సంబంధం, ఆలోచనలతో ఎంతగానో ఎదగాల్సిన వ్యక్తులు.... ఇవేవీ లేకుండ ఎదుటి వ్యక్తుల గొప్పతనాన్ని జ్ఞప్తికి పెట్టుకొని వారితో మాత్రమే తమ జీవితం గొప్పగా మారుతుందని నమ్మడం వలన గొప్పగా జీవితం లోని సుఖాలను మాత్రమే, సౌకర్యాలను మాత్రమే ఊహించుకుంటూ ఉంటారు. ఇది చైతన్య ప్రవంతిలో ముఖ్యపాత్ర వహిస్తోంది. అదే వారి ఆలోచనలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.

తక్కువ సమయంలో కలిసి ఉన్నప్పుడు ఎప్పుడు తమలో వున్న మంచి లక్షణాలనే చూపించాలని ప్రతి వ్యక్తి చేసే ప్రయత్నమే ఇక్కడ కూడా చేస్తారు. అదే నిజమైన వ్యక్తి లక్షణాలని ఎదుటి వ్యక్తులు నమ్మి దానినే ఎక్కువగా ఇష్టపడతారు. అయితే మనిషిలోని ఇష్టాలు, సంతోషాలు, ప్రాధాన్యతలు సమయం, వయస్సుతోపాటు మారుతూ వుంటాయని తెలుసుకోవాలి. మారుతున్న స్థానంలో కొత్త విలువలు, కొత్త ఆలోచనలు కూడా ఎదుటి వ్యక్తులు అర్ధం చేసుకోవడం అవసరం. దానికి అనుగుణంగా వారి ఆలోచనలు మారుతూ ఉండాలి. అప్పుడే ఆ సంబంధం కొనసాగుతుంది.



Scanned by CamScanner

## ? ప్రేమించడంలో ఎదుటివ్యక్తి గురించి మొత్తం తెలుస్తుందా?

! ప్రేమించుకునే ప్రక్రియలో ఒకరి మానసిక ప్రపంచం ఇంకొకరికి అర్థం కావాలి. వాటిపట్ల విముఖత ఉన్నా, ఇష్టం ఉన్నా, ఆ ప్రపంచం తాలూకు సమాచారం తెలిసి వుండాలి. ఆ వ్యక్తి ఆ ప్రపంచం తాలూకు పనులను విమర్శతో కాకుండా సహకారంతో అర్థం చేసుకునే పద్ధతిలో ఒకరికొకరు తోడ్పాటు అందించాలి. ఎవరి స్వాతంత్ర్యం వారికి వుండాలి. ఏ విషయం ఇష్టమో, ఏది వ్యతిరేకిస్తారో తెలిసి ఉండాలి. వాటి గురించిన సందేహాలు మంచి మనసుతో, స్నేహ పూరితమైన వాతావరణంలో చర్చించే అవకాశం కల్పించు కోవాలి. ఈ చర్యలవల్ల ఎదుటివ్యక్తుల ఆలోచనలను తాను తెలుసుకునే అవకాశం వస్తుంది. కనీసం వ్యక్తుల మంచి, చెడులు చర్చించడం అవసరం, కేవలం ఒకరికొకరు పొగుడుకోవడం వలన వ్యక్తుల గుణగణాలు తెలియవు. ఒక సంబంధంలో వ్యక్తుల జీవితాలకు సంబంధించిన అన్ని కోణాలకు సంబంధించిన విషయాలు చర్చకు రావాలి. కొంత కాలంపాటు ఈ స్నేహ సంబంధం కొనసాగాలి. ఘర్షణలు, ఆవేశాలు, కోపాలు, నిరసనలు అన్నీ అనుభవంలోకి రావాలి. అప్పుడే తామంటే ఏమిటో తమకు అనుభవంలోకి రావడం, ఏది తన జీవిత గమనాన్ని ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడం జరుగుతుంది.

అయితే ఒక వ్యక్తి మరొక వ్యక్తిని అర్థంచేసుకోవటం అనేది ఒక జీవిత కాలప్రక్రియ. ప్రతిరోజు ఒక మనిషి



Scanned by CamScanner

ఆలోచనలు కొన్ని వేల కొత్త అనుభవాలతో, కొత్తగా వచ్చే సమాచారంతో, తోటి వ్యక్తులతో నిరంతరం ఢీకొడుతుంటాయి. ప్రభావాన్ని చూపు తుంటాయి. వాటి సంఘర్షణతో కొత్త ఆలోచనలు రూపుదాల్చుతాయి. కొత్తగా ఆలోచించడం మొదలు పెడతారు. ప్రేమలో వున్న వ్యక్తులు నిరంతరం ఏ భేషజం లేకుండా విషయాలను నిరంతరం చర్చించుకునే వాతావరణాన్ని ఏర్పరుచుకోవాలి. అలాంటి వాతావరణం ఇద్దరు అనుకుంటే తప్ప దానిని తయారుచేసుకోలేరు, దానికి స్నేహం, పరస్పర గౌరవం, అవగాహన స్వేచ్ఛ, ఎదుటివ్యక్తుల ఆలోచనలపై గౌరవం మరియు నమ్మకం ఉండాలి. నమ్మకాన్ని పెంచుకోవడం అవసరం. అప్పుడే కొత్త ఆలోచనలకు పునాది. ఎదుటి వ్యక్తితో మాట్లాడటం వల్ల ప్రయోజనాన్ని ఆశించవచ్చు. చర్చించడం వల్ల తమ ఆలోచనలు ఒక కొత్త పంథాలో వెళ్ళవచ్చు అనే మార్గదర్శనం కలుగుతుంది. ఉత్సాహం పెరుగుతుంది. వ్యక్తుల మనోగతం తెలుసుకోవడం నిరంతర ప్రయాణం అవుతుంది.

**? జీవితంలో అన్ని రంగాలలో ఎదుగుదల లేదా దిగజారితే ప్రేమ ఉంటుందా? ఇద్దరి వ్యక్తుల మధ్య ప్రేమ నిలబడుతుందా?**

**!** ఇది మొత్తంగా ప్రపంచంలో ఉన్న ప్రేమికుల సమస్య. ప్రేమించుకున్న వాళ్ళు భార్యాభర్తలుగా మారినప్పుడు ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. భార్యాభర్త అంటే పెళ్ళి చేసుకోవడం ఒక్కటే కాదు. ఈ సమాజంలోని భార్యాభర్తల పాత్రలోకి ఒదిగిపోవడం,



Scanned by CamScanner

ఒకరినొకరు అలాంటి Expectationsతో జీవించడం, మొదలుపెట్టిన క్షణం నుండే ఒకరిపై ఒకరికి అధికారంకోసం పోరాటం మొదలవుతుంది.

జీవితం మొత్తం 1. ఆదాయం 2. సమాజం 3. కుటుంబ బంధాలు 4.వ్యక్తిత్వం ఈ నాలుగు చక్రాలతో నడుస్తుంది. ఈ నాలుగు సమృద్ధిగా పెరుగుతుంటే దాంతో ఇద్దరు వ్యక్తులు ఎదుగుతుంటే, వారి మానసిక, వ్యక్తిత్వ కాంక్షలు తీరుతుంటే, ఒకరికొకరు ఆత్మ సంతృప్తిని పెంచుకుంటే వ్యక్తుల మధ్య అంతరం తగ్గుతుంది.

## ప్రేమ గురించి కొన్ని ప్రశ్నలు

1. ఎందుకు ప్రేమలో పడతారు.
2. ప్రేమలో ఉన్నవారు తప్పులు ఏం చేస్తారు?
3. ప్రేమలో ఉంటే ఆనందం, అందం ఎందుకు వస్తుంది?
4. ఎందుకు ప్రేమలోంచి విడిపోతారు
5. అసలు ఎందుకు ప్రేమించుకోవాలి?
6. ఎవరినైనా ప్రేమించవచ్చా?
7. ఏది యువతీయువకులను ప్రేమలో పడేస్తుంది?
8. ఏది ప్రేమలో ఉండేటట్లు చేస్తుంది?



Scanned by CamScanner

## ముందుగా....

'ప్రేమ' ఇద్దరి మధ్య వుండాల్సిన ఉద్వేగం ఆ ఇద్దరికే పరిమితం కాకుండా వాళ్ళ చుట్టూరా వున్న వ్యక్తులను కూడా ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా అదే వయస్సుతో వున్న వాళ్లను కూడా ఇలాంటి ఆలోచనే చేయమంటుంది. ఏ యువతి, యువకుడినైనా ప్రేమ గురించి మీ అభిప్రాయమేంటని అడిగితే వారు 'ఒక అనిర్వచనీయమైన భావన అని దానిని వేరే వ్యక్తి నుండి లభించడం అదృష్టమనే' అభిప్రాయపడతారు. ప్రపంచంలో ఎక్కడ చూసినా కొన్ని వేల కోట్ల బిజినెస్ ప్రేమ పేరుమీద జరుగుతుంది. ప్రతిరోజు ఎక్కడో అక్కడ యూనివర్శిటీలో దీనిమీద చర్చ జరుగుతుంది. ఇది అత్యంత ఆకర్షణీయమైన, అవసరమైన Emotionగా మార్చివేయబడ్డది. ఇద్దరి వ్యక్తుల మధ్యన వుండాల్సిన ప్రేమ గురించి కాక లైంగిక వాంఛకు ఎందుకు ఇంత విలువ వచ్చిందంటే సైకాలజిస్ట్‌లు దీని గురించి చర్చించే కంటే ముందే రచయితలు, కవులు, సినిమా డైరెక్టర్స్ దీన్ని ఒక గొప్ప భావనగా Emotionగా ఈ భావజాలాన్ని అంటించేసారు. ప్రపంచంలో జరిగిన గొప్ప ప్రేమలు మనకు తెలిసినవి లైలా-మజ్ను, రోమియో-జూలియట్, దేవదాసు-పార్వతీలు అన్న కథలు, సినిమాలు, డబ్బులు చేసుకోవచ్చు. సో. దీనిని ఒక కమోడిటీగా మార్చి గ్రీటింగ్ కార్డులు, లవ్ బహుమతులు, కవితలు, మ్యూజిక్ ఆల్బమ్, వీడియో ఆల్బమ్‌లు, సినిమావల్ల కొన్ని వేలకోట్ల రూపాయల బిజినెస్ జరుగుతుంది.



Scanned by CamScanner

'ప్రేమ ఉద్వేగంలో వుండే సమస్య సమాజంలో ఉన్న కట్టుబాట్లను, ఆచారాలను, నియమాలను, ప్రభుత్వ ఉత్తర్వులను, శిక్షాస్మృతులను, సమయాన్ని కూడా లెక్కచేయకుండా చేస్తుంది. వాటిని నిర్భయంగా ఎదురిస్తుంది. వాటిని బ్రేక్ చేస్తూ ముందుకు వెళ్తుంది.

## ? వ్యక్తులు ఎందుకు ప్రేమలో పడతారు?

! ఎ. వ్యక్తులు రకరకాల కారణాలతో ఎదుటివ్యక్తి ప్రేమలో పడతారు.

1. మంచికారణాలు / సానుకూల కారణాలు
2. చెడు కారణాలు / ప్రతికూల కారణాలు

**1. మంచి కారణాలు :**

★ వాళ్ళలో ఉండే మంచి లక్షణాలు, ఆలోచనలు షేర్ చేసుకోవడానికి

★ ఇండిపెండెంట్‌గా వుంటూనే వాళ్ళ జీవితాలలోంచి సంతోషాన్ని, దుఖాన్ని, కష్టాలను షేర్‌చేసుకోవడం

★ ఆనందాలను, ఆశయాలను మంచి మనసుతో ఇచ్చి పుచ్చుకోవాలనే ఆలోచనతో

★ ఇంకొకరి తోడ్పాటు బాగుంటుందని, దాంతో ఇంకా సంతోషంగా వుండవచ్చుననే భావన వలన

★ ప్రేమలో వుండటంకంటే.... ప్రేమ అనే భావనను ప్రేమించటమే ఎక్కువ మంది చేస్తుంటారు. అలాకాక ప్రేమంటే ఏమిటో, అర్థం చేసుకొని దాంట్లో వున్న సంతోషాన్ని అనుభవించటం, మంచి చెడుల పట్లవున్న అవగాహనను పెంపొందించుకోవటం అవసరం.



Scanned by CamScanner

★ చాలామంది వారిచ్చే ట్రీట్‌మెంటు వల్ల, ఎదుటి వ్యక్తులను ప్రేమిస్తారు.

★ ఎందుకంటే వాళ్ళు ఎప్పుడు మంచి మనుష్యుల మధ్య మంచి వాతావరణంలో వుండాలనుకుంటారు. వాళ్ళను అర్థం చేసుకోబడటం, అర్థం చేసుకోవడం బాగుంటుంది.

★ వాళ్ళ ఇంట్లో, ఇంటి సభ్యులనుండి ఇలాంటి వాతావరణం దొరకకపోవడం వలన ఎదుటి వాళ్ళ ఆదరాభిమానాలతో ఉబ్బితబ్బిబ్బౌతారు.

★ కుటుంబ సభ్యులు వారికోసం ప్రత్యేక సమయాన్ని వినియోగించకపోవచ్చు, వాళ్లకు అంత సమయం లేకపోవచ్చు లేదా? మీరు అనుకున్నప్పుడు వారు సమయాన్ని ఇవ్వకపోవచ్చు వాళ్ళ పనుల్లో వారు బిజీగా ఉండవచ్చు.

★ ఇంట్లో వాళ్ళు మిమ్మల్ని ప్రేమించినప్పటికి ... మీకోసం అవసరమైన ప్రతి సమయంలో, మీకు వారు తోడుగా వుంటామన్న గ్యారంటీ కనిపించకపోవచ్చు.

లైంగిక పరమైన అలోచనలకు, అలాంటి పనులకు సహాయం చేయగల వ్యక్తులను, ఎమోషనల్‌గా, ఫిజికల్‌గా కంఫర్టబుల్‌గా వుండే వ్యక్తులతో ప్రేమలో పడటం.

★ ప్రేమంటే ఒక విశ్వాసం నమ్మకం... సహాయం చేయగలడనే నమ్మకం.



Scanned by CamScanner

## ప్రతికూల కారణాలు

★ ఎక్కువ మంది వ్యక్తులు ఒంటరిగా వుండడానికి భయపడతారు. అందుకోసం ఎవరినో ఒకరిని ప్రేమిస్తారు. తర్వాత వారిని చెడ్డవాళ్ళుగా తేలుస్తారు.

★ ఇలా ఒంటరిగా వున్నవాళ్ళు, వుండలేని వాళ్ళు ఎవరినో ప్రేమించే క్రమంలో వాళ్ళలో వున్న భావాలను, యాటిట్యూడ్స్‌ని కనపడిన దానిని పట్టించుకోరు.

★ ఒంటరిగా గడపలేనివాళ్ళు, ఎవరైన ఒకరితో స్నేహం చేయాలి, ప్రేమించెయ్యాలి అనుకుంటారు. అదే వాళ్ళకు అన్ని భయాల నుండి విముక్తి అనుకుంటారు. దీంతో తొందరగా స్నేహం అయ్యేది Wrong Persons తోనే.

★ ఎవ్వరు వాళ్ళపట్ల ఇంటరెస్ట్ చూపితే వాళ్ళతో స్నేహం మొదలుపెడతారు. అవతలి వ్యక్తి మంచివాడా, చెడ్డవాడా అని తెలుసుకోకుండానే వారితో ప్రేమలో పడతారు. వాళ్ళ వృత్తి, ప్రవృత్తి జీవితంలోని ప్లాన్స్ ఎలాంటివో కూడా పట్టించుకోకుండా వుంటారు.

★ విచక్షణలేని ప్రేమలు, ప్రేమవలన సెక్స్‌వలన వాళ్ళలో వున్న నెగెటివ్ అంశాలు చూడలేకపోవడం, ఒకరికొకరు rapport బాగా అభివృద్ధి చెందిన తర్వాత.. వ్యక్తుల్లో వుండే నెగిటివ్ లక్షణాలు కన్పించడం, లేదా ఏదైనా అభిప్రాయబేధాలు వచ్చినప్పుడు, అర్గ్యుమెంట్స్ జరిగినప్పుడు వెంటనే నెగిటివ్‌గా కన్పించడం, రిలేషన్‌షిప్ నుండి బయటకు రావాలన్పించడం సర్వసాధారణం.



Scanned by CamScanner

* Relationship just for showoff అనుకొని తను, లవర్/పార్ట్‌నర్‌లో గొప్పదనాన్ని చెప్పుకోవడం, చెప్పుకోవడం కోసం వాళ్ళతో ప్రేమిస్తున్నానని అనుకోవడం, చూశావా నాకోసం అతను/ఆమె ఏమైనా చేస్తుంది అని తమ మధ్య వున్న ప్రేమను లెక్కకట్టే ప్రయత్నం, అందరికీ తెలియజెప్పే ప్రయత్నం చేయడం సర్వసాధారణం.
* పై రిలేషన్‌షిప్‌లో ప్రేమను ఒక Social Statusగా ప్రేమించిన వ్యక్తి ఒక షో పీస్‌గా మాత్రమే కనపడతారు తప్ప, వాళ్ళ మధ్యలో అనుబంధం, షేరింగ్, కేరింగ్, ట్రూత్ ఇవేవి ప్రాతిపదికకావు. జస్ట్ మేము ఒంటరిగా లేము అని చెప్పుకోవడం కోసమే.
* చాలా సమయం మనం మనకు అనువైన, కరక్ట్ పర్సన్ దొరికే వరకు వెతుకుతుంటాము, ఒంటరిగా వుండడం నేరమైనట్టు, అందరి దృష్టిలో తప్పుగా కనపడుతుందో ఏమో, మనల్ని ఎవరు ప్రేమించట్లేదు అనే భావనకంటే, మనల్ని మనం కరెక్ట్ చేసుకోవడం, నచ్చిన వ్యక్తులే మనల్ని వెతుక్కుంటూ వస్తారు అని అనుకోవాలి.
* మిమ్మల్ని ప్రేమించటం లేదని తెలిసిన వ్యక్తితో మీరు ప్రేమలో కొనసాగలేరు. మీరు పవిత్రతో ఎవరూ మిమ్మల్ని ప్రేమించటం లేరు అన్న కారణం కూడా మీరు ఆవ్యక్తిలో ప్రేమలో కొనసాగేందుకు తోడ్పడదు.
* If you get anything without giving anything, than you are most likely to lose what you get.
* People should realise understand that rejection is normal and everyone will love you but also not everyone will hate you.
* The time wasted being with someone you don't love could have been spent finding someone you love.



Scanned by CamScanner

## ? Why do people fall out of love

! వ్యక్తులు రకరకాల కారణాలతో ప్రేమిస్తారు. కొందరు ఒంటరితనం పోగొట్టుకొనడానికైతే కొందరు తాము ఇంకొకక ఫలానా వ్యక్తితో ప్రేమలో పడితే కంప్లీట్ అవుతామని నమ్మి, అలాంటి వ్యక్తుల కోసమే వెతికి పట్టుకొని ప్రేమిస్తారు. ప్రేమించడం మొదలుపెట్టిన తర్వాత ఈ వ్యక్తి యొక్క అవసరం లేదని ... ఆ వ్యక్తి లేకున్నా తను సరిగ్గానే వుండగలననే నమ్మకం ఏర్పడగానే వ్యక్తులు దూరమవుతారు.

★ తాను అనుకున్న లక్షణాలు అన్ని ఉన్నట్టు అన్పించి, వేరే లక్షణాలను బయటపడుతుంటే వెంటనే విడిపోతారు.

★ ఎమోషన్ లెవెల్స్ తేడాగా వున్న ఒకరి నుండి ఒకరు సంతోషం పొందటం లేదని తెలుసుకోగానే విడిపోతారు. ఏదైనా రాంగ్ రీజన్‌తో (సెక్స్, రిలేషన్) వచ్చి అది తీరగానే వెళ్ళిపోతారు. శరీరంలో జరిగే రసాయనిక చర్యలు, హార్మోన్లు, యవ్వనం వల్ల ప్రతిరోజు కలిసి పనిచేసే అవసరం అనివార్యం అయినప్పుడు కమిట్‌మెంట్, సెక్సు కోరికలు తీర్చుకోవడానికి కలిసి, అది తీరగానే విడిపోతారు. మళ్ళీ ఇంకొకరితో ఈ అవకాశం రాగానే వారితో వెళ్ళిపోతారు.

★ ఒకరిపట్ల ఒకరికి ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ ఫుల్‌ఫిల్ కానప్పుడు నిరాశ చెంది ఇంక లాభం లేదనుకొని వ్యక్తులు దూరం అవుతారు.



Scanned by CamScanner

★ మానసిక వత్తిడిలో వుండి ప్రేమలో వున్నవారికి ఆ వత్తిడి తగ్గిపోగానే ప్రేమించి బయటకు వెళ్ళిపోతారు.

★ తల్లిదండ్రులు, కుటుంబం యొక్క విపరీతమైన ఆంక్షలకు, హింసకు, దౌర్జన్యానికి తట్టుకోలేక, కలిసేముందు మంచితనం, స్నేహంగా వుండటం, మంచి ప్రవర్తన వుండి తర్వాత చెడ్డగా మారిన వాళ్ళ నుండి వెంటనే వెళ్ళిపోతారు.

★ ఒక్కోసారి మంచి వాళ్ళకన్న, మంచిగా నటించేవారు చాలా మంచివాళ్ళుగా కనపడతారు. వాళ్ళలో ఉన్న చెడు కన్పించిన, ఈ మంచిని చూసి దానిని విస్మరించడంవల్ల ఆ చెడు ఒక్కొక్కసారి మనల్ని విపరీతంగా బాధపడేట్టు చేస్తుంది. వారి నుండి దూరంగా వెళ్ళినా అది మనల్ని చాలా భాగం బాధపెడుతుంది. కాబట్టి చాలా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

★ కొంత మంది ఆకర్షణ, ప్రేమించాలని ఎవరో ఒకరు మనకు ఉండాలి కాబట్టి ప్రేమిస్తున్నట్టు అన్పిస్తోంది. నిజమే కాబోలు అనుకుంటారు. అలాంటివారు ఎక్కువ రోజులు ఇది నడిపించలేరు. అప్పుడు బాధపడతారు. ప్రేమనుంచి బయటకు వస్తారు.

★ ఎలాంటి వ్యక్తుల మీద తమమీద మరియు నమ్మకం లేనివారు

★ ప్రేమ గురించి పూర్తిగా తెలియనివారు దీంట్లోకి ప్రవేశించి అంత అద్భుతంగా, అందంగా, ఆనందంగా ఉంటుందని నమ్మే వాళ్ళు, జీవితం అలా జరగట్లేదు. చాలా సంఘర్షణ ఉందని భయపడి బయటకు వెళ్ళేవారు.



Scanned by CamScanner

★ ఏ లక్షణాన్నైతే ఇష్టపడి అవతలి వ్యక్తిని ప్రేమిస్తారో ఆ లక్షణాన్ని ఎల్లప్పుడు కాపాడుకోవాలి అది లేనప్పుడు వెంటనే ఆ రిలేషన్‌షిప్ కాస్తా కరిగిపోతుంది.

★ ఒకరికొకరి సమయాన్ని ఇచ్చి ఆ రిలేషన్‌షిప్ కొరకు పనిచేయడం, అంత సమయం లేనప్పుడు విడిపోవడం చేస్తారు.

★ వ్యక్తుల ఆశలు, ఆశయాలు, differentగా ఉన్నప్పుడు అవి ఈ వ్యక్తులతో కలిస్తే సాధించలేమని అన్పించినప్పుడు

Successful relationship are based on trust, caring honesty, love, tolerance sharing & forgiven

Most relationship are breakdown normally due to lack of one or more of these things.

**? ఎవరితోనైనా ప్రేమలో పడి దానిని కంటిన్యూ చెయ్యొచ్చా?**

**!** ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు, పడలేరు, కంటిన్యూ చేయలేరు.

★ ప్రతివ్యక్తి డిఫరెంట్, మనకు డిఫరెంట్ వస్తువులు కావాలి, డిఫరెంట్ విషయాల పట్ల ఆసక్తి వుంటుంది. కోరికలు, ఆలోచనలు, ఆశయాలు, గోల్స్, ఆశలు ఉంటాయి. ఇవన్నీ కలిస్తేనే ప్రేమ అంకురించే అవకాశం కాబట్టి అందరితో ప్రేమను కలిగివుండటం కష్టం. ఒక వేళ ఉన్నా అది ఎక్కువ రోజులు నిలవడం లేదు. ఎందుకంటే ప్రతి వ్యక్తితో మీ ఆలోచనలను, ఆశయాలను మార్చుకుంటూ మీ ప్రేమను పొందినా 'నటించినా' ఎప్పుడో ఒకప్పుడు ఆ నటనల పొరను చీల్చుకొని వారేంటో తెలుస్తుంది. అప్పుడు ఆ ప్రేమ నిలబడలేదు.



Scanned by CamScanner

★ వెంటనే అందరితో ప్రేమను నటించొచ్చు కాని ప్రేమించడం కష్టం.

★ ఒకరు, ఇద్దరు ముగ్గురిలో తనకు కావలసిన లక్షణాలన్ని ఒక్కరిలో దొరికినప్పుడు తనకు నచ్చిన లక్షణాలను కొంతమందిలో చూసి వారిని ప్రేమించవచ్చు.

★ చాలామందితో ప్రేమలో పడటం అవసరం లేదు. సమయంలేని ఏ రిలేషన్‌షిప్ నిలబడదు. కాబట్టి అంతమందికి సమయం కేటాయించటం ఏ వ్యక్తికి కుదరదు. ఎందుకంటే జీవించడం కూడా ఉంది. జీవించడానికి ఏదో ఒక పని చేయ్యాలి. దైనందిన కార్యక్రమాలు చేయాలి కాబట్టి.

★ ప్రతి మనిషికి ఇంకో మనిషి వుంటారనేది లోక నిర్వచనం, కాబట్టి అలాంటి వ్యక్తి కోసం మనం బెటర్‌గా తయారవ్వడం ఇంపార్టెంట్. ఎదుటి వ్యకుల్లో బెటర్‌గా, బ్రహ్మాండంగా వుండాల్సినవి ఎంచుకోవడం, ఊహించడంతోపాటు, ఇలా ఉండటం కూడా అవసరం అని నమ్మి దానికోసం ప్రిపేర్ కావాలి.

★ ప్రేమలో ఇద్దరు ఉండటం అవసరం. ఒకరు ప్రేమలో ఉండి, ఇంకొకరు లేదంటే ఆ ప్రేమ వర్ధిల్లదు. ఇద్దరిలో ఆ ప్రేమ ఫరిడవిల్లేదాకా ప్రయత్నించాలి.

## ? ఏది ప్రేమించేట్టు చేస్తుంది

! Talking brings about an emotional attachment, which is stronger than physical attachment.

★ వ్యక్తులు ఆలోచన, స్టైల్, నడక, మాట, భాష, Physic, Dressing భవిష్యత్తు గురించిన ఆలోచనలు ప్రవర్తన,



Scanned by CamScanner

ప్రపంచం, అలాంటి వ్యక్తుల గురించిన ఆలోచనలు, బాధ్యత, బాధ్యత లేని తనం ఏదైనా సరే.

★ మాట్లాడుకోవటం వలన దగ్గరితనం వస్తుంది దాంతో ఎదుటివాళ్ళు మనకు సంబంధించిన వారే అనే భావన కలుగుతుంది. అలాంటి వాళ్ళ సమక్షంలో చాలా కంఫర్టబుల్‌గా వున్నట్టుగా ఫీల్ అవుతారు. అలాంటి వత్తిడి లేకుండా స్వేచ్ఛగా భావ ప్రకటన చేసే వాతావరణం వుంటుంది. ఇది ఎక్కువ ఎమోషనల్ అటాచ్‌మెంట్ పెంచుతుంది.

★ షేర్ చేసుకున్న ఆలోచనలు, వేరొకరికి చెప్పకుండా వుండగలిగే వాతావరణం, అంత సెక్యూరిటీ భావన ఏదైనా చెప్పగలిగే వాతావరణం, ధైర్యం ఇవ్వడం ముఖ్యం.

★ వ్యక్తుల సమక్షంలో ప్రేమగా వుంటుంది. ఉన్నకొద్దీ వుండాలనే భావం వుంటుంది. మాట్లాడే కొద్దీ మాట్లాడాలనిపిస్తుంది.

★ వాళ్ళ స్పర్శ బాగుంటుంది, ఎప్పుడు అంటి పెట్టుకోవా లనే వుంటుంది.

★ వాళ్ళ సమక్షంలోనే ఎక్కువ కాలం గడపాలని కోరిక కలుగుతుంది. ఎదుటి వ్యక్తులు అలాంటి comfort zone క్రియేట్ చేస్తారు.

★ ఎదుటివ్యక్తులు తన ఆలోచనలకు, భావాలకు, చర్యలకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వడం తన మాటను, అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యతలను పెంచడం తనను చాలా స్పెషల్‌గా, బెటర్‌గా ఫీలయ్యేట్టు ట్రీట్ చెయ్యడం. ఇవన్నీ ఎక్కువ దగ్గరి తనం ఫీలయ్యేలా చేస్తుంది.



Scanned by CamScanner

★ ఏ విషయం చెప్పినా, దానిని తాను ఎట్లా తీసుకుంటారో అంతే సెన్సిటివ్‌గా, అదే భావనతో ఆ విషయాన్ని అంతే గౌరవాన్నిచ్చి అర్థం చేసుకోవడం వ్యక్తికి ఎంతో ఓదార్పును కలిగిస్తుంది. ఈ మనిషి నాలో మనిషే అనే భావన కలిగిస్తుంది.

★ ఎదుటి వ్యక్తుల ఆలోచన సరళీ, ఆచరణ, సమాజం, కుటుంబం, వృత్తి, చదువుపట్ల, జీవితంపట్ల, డబ్బుపట్ల బాధ్యతగా మెలగడం ఇందులో ఏ అంశం అయినా వ్యక్తి పట్ల సానుకూలంగా స్నేహం చేసేందుకు రహదార్లు అవుతాయి.

★ తను అనుకున్నంత గొప్పగా జీవితంలో, చదువులో రాణించినప్పుడు, తనలో ఏవో వ్యక్తిత్వ లోపాలు ఎలాంటి వ్యక్తి సంబంధంతో వాటిని అధిగమించ వచ్చునని తలంచి ఎదుటి వ్యక్తి ప్రేమకోసం తపిస్తారు.

## ? ప్రేమ చిరకాలం ఉండాలంటే ఏం చేయాలి

! ప్రేమలో పడటం చాలా ఈజీ కాని ఆ ప్రేమను నిలబెట్టుకోవటం చాలా కష్టం. దానికోసం శ్రమించాలి, ఆలోచించాలి. సమయాన్ని ఇన్వెస్ట్ చేయాలి. నైపుణ్యాలు నేర్చుకోవాలి. సహనం పెంచుకోవాలి.

★ నువ్వొక్క ప్రక్కనే కాకుండా అవతలి వ్యక్తికూడా ఈ రిలేషన్ షిప్ కోసం వర్క్ చెయ్యాలి. నేను ఏమి చెయ్యను. అవతలి వ్యక్తి అన్ని చేస్తారు అనుకుంటే రిలేషన్‌షిప్ నిలబడటం కష్టం.

★ ముందు ఏ కారణంతో అయితే ఈ రిలేషన్‌షిప్ మొదలైందో అది తప్పకుండా గుర్తు పెట్టుకుని,



Scanned by CamScanner

ముందుకెళ్ళాలి. మొదటి లక్షణాలు నిరంతరం ముందుకు తీసుకెళ్ళాలి, వాటిని అభినందిస్తూ ఉండాలి.

★ ప్రతి రిలేషన్‌షిప్‌కు కావలసింది నమ్మకం, విశ్వాసం. వాటిని నిరంతరం కాపాడుకోవాలి. వాటికోసం కొన్నిసార్లు వీలైతే మన సంతోషాలు త్యాగం చెయ్యాలి.

★ మంచి కమ్యూనికేషన్ ఉండాలి. అపార్థాలకు తావుండకూడదు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి.

★ ఇద్దరూ ప్రేమతో ఉండాలి. ఇద్దరూ దానికోసం ప్రయత్నించాలి.

★ ఎదుటి వ్యక్తులు చెడ్డవారని, వ్యతిరేక లక్షణాలు ఉన్నాయని తెలిసినప్పుడు, వారి నుండి దూరంగా వెళ్ళిపోవడం మంచిది. నేను వాళ్ళను మారుస్తాను అనుకోవడం తర్వాత డిస్సపాయింట్ కావటం సహజం. మనుషులను మార్చడమే మీ పని కాదు, అప్పుడప్పుడు జాలి, కరుణ లాంటి ఎమోషన్స్‌తో ప్రేమించటం సరికాదు ఇవి ప్రేమను పెంపొందించలేవు. మనను మనం చీట్ చేసుకోకూడదు.

★ ప్రేమలో ఉన్నవారు చాలా రోజులు ఈ సంబంధాన్ని కొనసాగించడానికి సెక్స్‌లో ఇన్‌వాల్వ్ అయితే చాలా రోజులు కంటిన్యూ అవుతుందనుకుంటారు కానీ అది తొందరగా బంధం తెంచుతుంది. లేదా ఆ సంబంధం దానికే పరిమితం అవుతుంది.



Scanned by CamScanner

# ప్రేమలో రకాలు

ప్రేమ పేరు : ఇన్‌ఫ్యాచుయేషన్–వ్యామోహము

లక్షణాలు : వ్యామోహం, ఎదుటి వ్యక్తుల నడక, మాట, బాడీ, డ్రెస్–సక్సెస్. ఏదైనా సరే. విపరీతంగా నచ్చడం..వారితోనే జీవితం అని ఫీల్ కావడం ఎవరు చెప్పిన వినకపోవడం.. వినాలన్న స్పృహ లేకపోవడం.

వయస్సు : టీనేజ్ మరియు అంతకంటే ఎక్కువ వయస్సు వాళ్ళ మధ్య ఉదా॥(టీచర్–స్టూడెంట్స్)

ఆర్థిక పరిస్థితి : పరిగణలోకి రాని అంశం

కుటుంబ పరిస్థితి : కుటుంబ పరిస్థితి కొంత సమస్యాత్మకంగా ఉండటం.

విద్య : ఇంటర్ ఆపై స్థాయి విద్య

గమ్యం : ఆరాధనే ముఖ్యం

పరిణామం : ఏదో ఒక చిన్న కారణం.. వెంటనే విడిపోతారు. అస్సలు కలుసుకోని వాతావరణం ఏర్పడుతుంది. ఎంతగా విడిపోనిబంధం అనుకుంటారో.. అంతలా విడిపోవడం దీని లక్షణం.

ప్రేమ పేరు : రియల్ లవ్

లక్షణాలు : ఇద్దరి మధ్య మంచి స్నేహం.. అర్థవంతమైన చర్చలు ఒకరంటే



Scanned by CamScanner

ఒకరికి గౌరవం.. ప్రేమ. ఒకరి బాగుకోసం ఒకరు తపించడం ఎల్లప్పుడు ఒకరు ఇంకొకర్ని ఎంకరేజ్ చేసుకోవడం. ఒకరి బాగుకొరకు ఇంకొకరు తపించడం.. ఆలోచించడం, శ్రమించడం.. మంచి వ్యక్తిత్వం, ఆత్మాభిమానం శాతం ఎక్కువ. వ్యక్తిని ఉన్నదున్నట్టుగా ప్రేమించగలగడం.

వయస్సు : టీనేజ్ నుంచి మొదలయ్యి 25 సం॥ల తర్వాత వరకు ఉంటుంది.

ఆర్థిక పరిస్థితి :మధ్య తరగతి లేదంటే ఇంకొంచెం తక్కువస్థాయి

సామాజిక స్థాయి : చెప్పలేం

విద్య : ఎక్కువగా ఉన్నత విద్య

గమ్యం : వివాహం వైపు కలిసి జీవించాలనుకోవడం

పరిణామం :వివాహం, కలిసిమెలసి అన్యోన్య దాంపత్యం. కొంత మానసిక బాధ. ఎదుటి వ్యక్తిని ఇంకా సంతోషంగా ఉంచలేకపోతున్నామనే భావన.

**ప్రేమపేరు : వన్ వే లవ్ (ఏక పక్ష ప్రేమ)**

లక్షణాలు : ఒక వ్యక్తి గురించి... విపరీతంగా ఆలోచించడం. ప్రతి పని ఎదుటి వ్యక్తికి ఎలా వుంటే, ఏం చేస్తే ఇష్టం. ప్రేమ కలుగుతుందో అని అలానే



Scanned by CamScanner

ప్రవర్తించడం.. కాని ఎవరినైతే ప్రేమిస్తున్నారో ఆ వ్యక్తికి తెలియజెప్పక పోవడం.. వాళ్ళతో ఉంటూ, వాళ్ళ అవసరాలు తీరుస్తూ వుంటారు.

వయస్సు :టీనేజ్ నుంచి అన్ని వయస్సులవారు

ఆర్థిక పరిస్థితి :సంబంధం లేదు

సామాజిక స్థాయి :మధ్యతరగతి కుటుంబం

విద్య :ఇంటర్ ఆపై చదువు

గమ్యం :ఎదుటివారు తమ ప్రేమను తెలుసుకొని.. వివాహం చేసుకుంటే బావుంటుదంని వీళ్ళ ఆలోచన.

పరిణామం :కొన్ని రోజుల తర్వాత, నిరాశ.. నిస్పృహ

**ప్రేమపేరు :ప్రాక్టికల్ లవ్ (ప్రాయోగిక ప్రేమ)**

లక్షణాలు :ఒకరంటే ఒకరికి మామూలు స్థాయిలో అభిమానం. ఒకరంటే ఒకరికి మామూలు ఆధారపడే స్థితి. చేసే ప్రతి పని ఉపయోగంగా ఉంటుందా లేదా? తరచి తరచి చూడటం. అవసరాలు, డబ్బు, సెక్యూరిటీ ముఖ్యాంశాలు. అజమాయిషీ ఎక్కువగా ఉండడం, అనుమానం ఎక్కువ. నేను సరిగ్గానే ప్రేమిస్తున్నానా? లేదా? అని పదే పదే చెక్ చేసుకోవడం భవిష్యత్తుకు ముడివేసి జీవించడం.

వయస్సు :20 ప్లస్ లేదా 30 ప్లస్

ఆర్థిక పరిస్థితి :మధ్య తరగతి, మంచి ఆర్థిక పుష్టి



Scanned by CamScanner

సామాజిక స్థాయి : అగ్రవర్ణం

విద్య : ఆర్థిక పరిస్థితి ముఖ్యంగా పరిగణిస్తారు. చదువు మామూలు స్థాయి

గమ్యం : వివాహం

పరిణామం : లాభనష్టాల్లో నష్టం ఎక్కువ అయితే ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు విడిపోయే పరిస్థితి. అపనమ్మకం వలన విభేదాలు.

**ప్రేమపేరు : మిరేజ్ లవ్**

లక్షణాలు : ఎదుటివాళ్ళ ప్రవర్తన, వాళ్ళ కదలిక.. మనల్ని ఉద్దేశించినట్టు ఫీల్ కావడం మూలానా.. వేరేవాళ్ళ వద్ద.. వాళ్ళ ప్రవర్తనను చూడకపోవడం మూలానా! ... మనమీద ప్రేమకోసమే అని అన్వయించుకోవడం..అతి మామూలు స్పందనైనా... తనకే ప్రత్యేకం అనుకోవడం... నిజానికి ఈ వ్యక్తికి.. ఆ వ్యక్తి పట్ల ఏ విధమైన అనుబంధం ఉండదు. మామూలు పరిచయం తప్ప ఊహాత్మకమైన రిలేషన్‌షిప్.

వయస్సు : 20 ప్లస్

విద్య : ఇంటర్‌తో మొదలయ్యి.. పి.జి వరకు

గమ్యం : పెళ్ళివైపు ఆలోచిస్తారు.

పర్యవసానం : ఎదుటి వాళ్ళు అస్సలు ఈ ప్రేమను అంగీకరించలేరు. తీవ్రమైన మనస్థాపం... పగ, ద్వేషంగా పరిణామం చెందవచ్చు.



Scanned by CamScanner

| | |
|---|---|
| ప్రేమ పేరు | :వర్చువల్ రియల్ లవ్ |
| లక్షణాలు | :దీనికి అన్ని రియల్ లవ్ లక్షణాలు ఉండడం. ఇద్దరిలో ఒక వ్యక్తి అవతలి వ్యక్తిని తీవ్రంగా ప్రేమించడం. రెండవ వ్యక్తికి.. వ్యక్తి పట్ల ఇష్టం వుండటం. ఎదుటి వ్యక్తి ప్రేమించినంతగా ప్రేమించక పోవటం.. ఎందుకంటే ఎదుటి వ్యక్తి వ్యక్తిత్వం నచ్చకపోవడం.. కాని ఎదుటి వ్యక్తి ప్రేమను కాదంటే.. బాధపడతాడని.. ఆ ప్రేమను రక్షించుకోవడానికి ఎదుటి వ్యక్తికి ఇష్టమైనట్టు ఉండటం.. ఒక్కరోజు కూడా విడిచి ఉండలేనటువంటి స్థితి. |
| వయస్సు | :టీనేజ్ |
| ఆర్థిక స్థితి | : మామూలు నుండి పై స్థాయి |
| గమ్యం | : వివాహం |
| పరిణామం | : వివాహం అయినా తర్వాత.. ఆర్థిక పరిస్థితి హాయిగా కొనసాగినంత కాలం.. ఈ బంధం బాగానే వుంటుంది కాని అవతలి వ్యక్తికి.. ఇబ్బంది గానే రోజులు నడుస్తాయి... ఏదైనా ఇబ్బంది వస్తే.. మాత్రం విడిపోవడానికి.. మార్గాలు అన్వేషిస్తారు. ఒకరివల్ల ఒకరు జీవితంలో నష్టపోయినట్టు భావిస్తారు. |
| విద్య | : డిగ్రీ మరియు పి.జి.స్థాయి |



Scanned by CamScanner

| | |
|---|---|
| ప్రేమ పేరు | :టైమ్‌పాస్ లవ్ |
| లక్షణాలు | :ఈ మధ్యకాలంలో కన్పించే లవ్. ఒకరంటే ఒకరికి ఇష్టాలుంటాయి. ఒకరి గురించి ఒకరు ఎక్కువగా తెలుసుకోవటానికి ఇష్టపడరు. కనీస ప్రయత్నం చేయరు. ఎలాగోలాగా.. సమయాన్ని సరదాగా కలిసి గడపాలనుకుంటారు. ఎక్కువ శాతం కలిసే వుంటారు. ఎక్కడికి వెళ్ళినా కలిసే వెళతారు. చుట్టూరా వున్న జనం... వీళ్ళది చాలా గట్టి బంధం అనుకు నేట్టుగా ఉంటారు. ఎవరి అవకాశాల కోసం వాళ్లు.. వేరే ప్రదేశాలకు వెళ్ళిపోతారు. వేరే వాళ్ళను పెళ్ళిచేసుకుంటారు. మళ్ళీ కలువొచ్చు. కలవకపోవచ్చు. |
| పర్యవసానం | :ఎవరైనా అప్పటి మిత్రులు కలిసినప్పుడు.. మళ్ళీ వాళ్లను కలుసుకోకపోవడం మూలానా వారి గురించిన ఎంక్వయిరీ కొంచెం ఇబ్బంది పెడుతుంది. కుటుంబంలో పై విషయం తెలిసినప్పుడు చిన్నగా ఇబ్బందులు వచ్చే అవకాశం. |
| గమ్యం | : టైమ్ పాస్– ఒక వ్యాపకంలా ఉండటం కోసం |
| ఉదాహరణ | : ట్రైన్ ప్రయాణం లేక దూరం ప్రయాణంలో |
| వయస్సు | : 20 + పైన |



Scanned by CamScanner

ప్రేమపేరు :లవ్ ఎట్ ఫస్ట్ సైట్

లక్షణాలు :దీనికి కొన్ని ఇన్‌స్టంట్ లక్షణాలుంటాయి. అయితే ఇది ఎక్కువగా మార్పుచెందడం, చెందకపోవడం అనేది వ్యక్తిపై ఆరాధన స్థాయిని బట్టి వుంటుంది. దీనిని రియల్ లవ్ వైపు నడిపించడానికి, ఇద్దరి మధ్య స్నేహం కుదిరే స్వభావం బట్టి వుంటుంది.

గమ్యం : వారితో పరిచయం పెంచుకోవడం మాట్లాడటం వీలయితే పెళ్ళివరకు తీసుకెళ్ళడం

పరిణామం :వీళ్ళకు లవ్ కలిగిన వ్యక్తులతో పరిచయం పెంచుకోవటం అందరికీ సాధ్యం కాదు. చాలా వరకు ఇది పర్సనల్ ఫీలింగ్ వరకే పరిమితం. ఎక్స్‌ప్రెస్ చేసే స్థితి దొరకదనే చెప్పాలి. నిజానికి ఇది Sexual Feeling తప్ప ప్రేమకాదు.

వయస్సు :25 ప్లస్ ఆపై వయస్సు

ప్రేమపేరు :ఇంటర్నెట్ లవ్

లక్షణాలు :ఎవరో ఏంటో తెలియకుండా ఛాటింగ్‌లో లేదా ఇ-మెయిల్ ఐడిలతో సరదాగా మొదలయిన ఈ పరిచయం ఒక అబ్సెషన్‌గా మారిపోతుంది. ప్రతిరోజు మెయిల్ కోసం చూడడం నెట్ మెయిల్స్ ద్వారా వచ్చే మాటలు, భావాలు నిజం



Scanned by CamScanner

అనుకోవడం, వాటితోనే విపరీతమైన ప్రభావంలో ఉండడం ఎదుటివాళ్ళ జవాబులననుసరించి జవాబు లేదా వాళ్ళ స్పందనను మెయిల్ చేయడం చివరకు పర్సనల్‌గా కల్సుకోవడం

పరిణామం : ఇది ఎక్కువ రోజులు నిలబడదు. పర్సనల్‌గా కలిసినా అది విపరీత ధోరణి లోకి వెళ్ళిపోవడం. అది అందరిలో ఎవరికో ఒకరికి నచ్చకపోవడం దూరం కావడం ఖాయం. ఒక్కోసారి చేదు అనుభవాలు ఎదురుకావడం.

గమ్యం : థ్రిల్ మరియు ఉద్వేగభరితమైన అనుభూతుల కోసం..టైమ్ పాస్.. కోసం

వయస్సు : 20 + పైన

**ప్రేమపేరు : బిజినెస్ లవ్ (వ్యవహారిక ప్రేమ) (రాజీపడే ప్రేమ) (వ్యాపారత్మక)**

లక్షణాలు : వ్యక్తుల మధ్య... అనుత్తులు.. అంతరాలు.. లాభాలు..నష్టాలు.. బేరీజు వేసుకొని.. సంబంధం నెలకొంటుంది. కలిసి జీవించడం మూలానా ఎంత లాభం ఉంటుందో.. ఆలోచించి ఒకరంటే ఒకరికి ఇష్టాలు ఏర్పడటానికి లవ్‌గా పరిగణించడం.

వయస్సు : 20 ప్లస్

ఆర్థిక స్థితి : గుడ్

సామాజిక స్థితి : గుడ్ ఎకనామికల్ పొజిషన్



Scanned by CamScanner

| | |
|---|---|
| విద్య | : హయ్యర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడిసిన్ మొదలగునవి. |
| గమ్యం | : వివాహం |
| పరిణామం | : ఆర్థిక పరిస్థితి బాగున్నంతసేపు, సమాజంలో ఇమేజ్ ఉన్నంతసేపు బాగానే కలిసి వుంటారు. లేదంటే విపరీతమైన డిస్టర్బెన్స్. |
| **ప్రేమపేరు** | **: ఎర్రాటిక్ లవ్ (Erratic Love) Irregular, uneven** |
| లక్షణాలు | : ఎదుటి వాళ్ళ ఇష్టా ఇష్టాలతో, మనసులతో సంబంధం లేకుండా ఎదుటివాళ్ళను ప్రేమించడం.. వాళ్ళు ఎంత అయిష్టత చూపించినప్పటికి.. దానిని పట్టించుకొనక.. దౌర్జన్యంగానైనా, ఎదుటి వాళ్ళను హింసించి, ఇబ్బంది పెట్టి వాళ్ళతో సాన్నిహిత్యం పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. |
| వయస్సు | : టీనేజర్స్ లేక 30 దగ్గర |
| ఆర్థిక స్థితి | : మామూలు స్థితి |
| సామాజిక స్థితి | : తక్కువ |
| విద్య | : ఉండవచ్చు, కానీ ప్రాముఖ్యత లేనిది |
| గమ్యం | : వివాహం వైపు |
| పరిణామం | : హింస జరుగుతుంది. మనుషులు దగ్గరయ్యే అవకాశాలు తక్కువ. ఎక్కువ శాతం జైలుకెళ్ళే ప్రమాదం ఉంది. |



Scanned by CamScanner

ప్రేమ పేరు : ఇన్‌స్టంట్ లవ్

లక్షణాలు :ఆకర్షణీయంగా, అందమైన వ్యక్తులను చూడగానే విపరీతమైన భావావేశం, స్పందనలు హృదయాన్ని ఉద్వేగ పడేట్టు చేస్తుంది. ఒక్కసారి మాట్లాడాలని, ఒక్కసారి స్పర్శించాలనే కోరిక విపరీతంగా వుంటుంది. మనకు సంబంధించిన వారనే భావన కలుగుతుంది. ఎదుటి వ్యక్తులు పూర్తిగా కొత్తవారు ఉంటారు.

వయస్సు : ఏ వయస్సులో వారైనా ఇది అనుభవంలోకి వస్తుంది.

ఆర్థిక పరిస్థితి : సంబంధం లేదు

విద్య : సంబంధం లేదు

గమ్యం : వారితో స్నేహం దొరికితే చాలు

పరిణామం : మళ్ళీ మళ్ళీ చూడడంలో ఈ ఆకర్షణ తగ్గిపోతుంది. రకరకాల స్థితిలో వాళ్ళను చూసినప్పుడు.. ఇంతేనా అనే నైరాశ్యం.. మనకు నచ్చని విధంగా మాట్లాడినా, ప్రవర్తించినా. ఈ లవ్ ఆవిరైపోతుంది. ఎక్కువగా మారే లక్షణం ఉంటుంది.

'లవ్' **Abuse relationship**గా మారే ముందు కొన్ని లక్షణాలను చూపిస్తుంది.

వారు ఒంటరిగా వున్నప్పుడు అది - Violance వైపు దారితీసే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని మీ మిత్రులకు తెలియచెప్పండి.

1. When your friend and her Boy friend are together, He calls her names or puts her down in front of other people.
2. He acts Extremely Jealous when she talks to other Boys, Even when she is completely innocent.
3. She apologizes for his actions/ behaviour and makes excuses for him.
4. She/he frequently cancels plans at the last minute for reasons sound true.
5. He's/ She always checking up on her/ him. calling or msging her/ and demanding to know where she has been and who has been with.
6. You've seen him/her loss his/her temper may be even break or hit things when he is mad.
7. She seems worried about upsetting him or making him angry.
8. She is gving up things that used to be important to her, such as spending time with friends or other activities.
9. his/ her out appearance or order have changed Dramatically. These could be signs of depresson, which could indicate abuse.
10. She has injuries she can't Explain, or the Explanations she give don't make sense. Believe "It is after hard to see the truth when one is caught up in emotion".



Scanned by CamScanner

# You & Me TEA Clubs

(Teenage emotional awareness)

Take **tea** membership and empower yourself :

## Purpose

Despite the educational ambitions, career goals, We must try to raise their community roles make them understand emotions.

## Membership and structure

A You&me TEA club is a non-profit organisation run by members through a committee, usually elected annually. Each club has rules which tend to be vigorously enforced. The committee will discipline members (common being a warning, or a ban for a period) for violations. Non-members are not allowed entry to avail the benefits of the club, unless signed in by a member.

While all members pay a monthly fee of Rs.25/- or Rs. 300 per annum, the primary income comes from membership. This can be utilized for various acitivities to develop the students profile.

## Policies

The Club shall not discriminate against anyone because of race, color, creed, national origin, gender, income status, marital status, or any other factor. Except for criminal charges or bad record is recognized by the college. However in special cases the body of the central office committee can take the decision on the membership is final.



Scanned by CamScanner

## Rules and Regulations

Must be a student in any college, he must finish x class, Take the consent from the parents, Correspondence will be through mails/sms/letters(on request). All clubs are connected with central clubof you&me.

## Appoint a Leader or Create a Network

It's important to have some sense of direction within your club, and a leader may be able to keep the group on track. Having a meeting for all members to brainstorm is a great way to generate ideas and group consensus. Will **Decide one direction on this.**

## Establish Rules

The point of having rules is to have a sense of cohesiveness and to reinforce order. Try to achieve a group consensus on everything from group discussion topics to group activities. Social club rules can include restrictions on attire and meeting locations and times.

## Find a Meeting Location

Pick a venue to host your meetings. This does not have to mean shelling out cash; you're simply looking for a complementary environment for your budding conversations and eventual networking. Focusing on less expenditure and simple style of functioning to do great work, simple things always make people to feel comfortable and great going and powerful.

**Join in this TEA club and motivate your friends to join to have great learning experience for your happy life. www.younme.info**



Scanned by CamScanner




Scanned by CamScanner